జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 16 ఆగస్టు 2025 పేజీలు : 10



# ఘనంగా 79వ స్వాతంత్ర
# దినోత్సవ వేడుకలు

- పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జాతీయ పతాకాన్ని ఎగరవేసిన మంత్రి
- ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు అవార్డులు
- ప్రశంస పత్రాల అందజేసిన మంత్రి
- డిఆర్డిఓ ద్వారా స్త్రీ నిధి కింద 349 కోట్ల రూపాయల రుణాలు
- ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు మూడు కోట్ల 80 లక్షలు రుణాలు
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మిగతా 2లో



## "సంస్థాన్ " జెడ్పి పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 15, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గం లోని మండల కేంద్రాలలో ఉన్న ఉన్నత పాఠశాలలను క్లస్టర్ పాఠశాలలుగా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కామరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల అనంతరం మునుగోడు నియోజకవర్గం లోని మునుగోడు, చందూరు, గట్టుప్పల్,...మిగతా 2లో

# జర్నలిస్టుల దశాబ్దాల కల...
# సాకారమైన వేళ..!

మిగతా 2లో

- మాట నిలుపుకున్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ సబ్ కలెక్టర్ అమిత్
- అద్భుత కృషి విలేఖరులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ
- ముఖ్య అతిథులుగా ఎంపీ రఘువీర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్



మిర్యాలగూడ, ఆగస్టు 15,(ప్రజాజ్యోతి): దశాబ్ద కాలంగా ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న మిర్యాలగూడ జర్నలిస్టుల కల సాకారమయ్యింది... ఫ్లోర్ లీడర్ గా మాట ఇచ్చి... ఎమ్మెల్యేగా గెలిచి ఇచ్చిన మాట నిలుపుకొని,విలేఖరుల కలను సాకారం చేశారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). విధి నిర్వహణలో అంకిత భావం, నిబద్ధతలో తనకు తానే సాటిగా... ప్రజాసేవలో నిమగ్నమైన స్థానిక సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ జర్నలిస్టుల కలను సాకారం చేసేందుకు అమోఘమైన కృషిని చేశారు. ఫలితంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా మిర్యాలగూడ లో దాదాపు ...మిగతా 2లో



## జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జిల్లా ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పి

# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జాతీయ పతాకాన్ని ఎగరవేసిన మంత్రి కోమటిరెడ్డి**

**ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు అవార్డులు**

**ప్రశంస పత్రాల అందజేసిన మంత్రి**

**డిఆర్డిఓ ద్వారా స్త్రీ నిధి కింద 349 కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను**

**ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు**

**మూడు కోట్ల 80 లక్షలు రుణాలు**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ ఆగస్టు 15(ప్రజా జ్యోతి)**





79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. నల్గొండ జిల్లా అభివృద్ధికి అమలు చేస్తున్న కార్యక్రమాలను తన సందేశం ద్వారా జిల్లా ప్రజలకు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి స్వతంత్ర సమరయోధులను సన్మానించారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. అంతేకాక డిఆర్డిఓ ద్వారా స్త్రీ నిధి కింద 349 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలను మహిళా సంఘాలకు అందజేశారు. అలాగే ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు మూడు కోట్ల 80 లక్షల రుణాల చెక్కును అందజేశారు. దీంతోపాటు పరిశ్రమల శాఖ కింద టీ ప్రైడ్ ద్వారా నలుగురికి కోటి 48 రూపాయల చెక్కును, మెప్మా కింద 12 కోట్ల 98 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలను అందజేశారు.కాగా వివిధ శాఖలు వారి అభివృద్ధిని తెలిపే విధంగా 12 స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాక వివిధ శాఖలు తెలిపేలా శకటాలను ఏర్పాటు చేశారు.వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్వతంత్ర దినోత్సవ వేడుకలలో నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం,నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ ఎం ఎల్ ఏ బత్తుల లక్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎం ఏ, ఆఫీజ్ ఖాన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ,జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,అదనపు ఎస్పీ రమేష్, ఏసిపి మౌనిక, జిల్లా సీనియర్ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు ,హాజరయ్యారు.

# జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయం లో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఎందరో స్వాతంత్ర పోరాట యోధుల త్యాగ ఫలితమే**

**జిల్లా ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పి**



**నల్గొండ ఆగస్టు 15(ప్రజా జ్యోతి)**

79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాఎస్పీ శరత్ చంద్ర పవార్ శుక్రవారం జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో గౌరవ వందనం స్వీకరించి,జాతీయ పతకాన్ని ఎగరవేశారు .అనంతరం జాతీయ గీతాలాపన ఆలపించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎందరో స్వాతంత్ర పోరాట యోధుల త్యాగ ఫలితమే మనం నేడు భారత దేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రశాంత వాతావరణములో గర్వంగా జరుపుకుంటన్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ , రమేష్, నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి,డి.సి.ఆర్.బి డీఎస్పీ రవి, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసుల ు,సీఐలు రాఘవరావు, రాజశేఖర్ రెడ్డి, రాము,శ్రీను నాయక్, మహా లక్ష్మయ్య ,జితేందర్ రెడ్డి ఆర్.ఐ లు సంతోష్,నరసింహ శ్రీనివాస్ యస్.ఐ లు,పోలీసు అధికారులకు సంఘం అధ్యక్షుడు జయరాజు,మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల దశాబ్దాల కల... సాకారమైన వేళ..!

(మొదటి పేజీ తరువాయి)







88 మంది పేద విలేకరులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేశారు. నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్,డీఎస్పీ రాజశేఖర్ రాజు లతో కలిసి విలేకరులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ విలేకరుల అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకమైన నిర్ణయం తీసుకొని ముందుకు పోతున్నఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ , సబ్ కలెక్టర్ల ను ప్రత్యేకంగా అభినందించారు.విలేకరులకు ఎల్లవేళలా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ అనేక ప్రజా సమస్యల పరిష్కారంలో కీలకమైన పాత్ర పోషిస్తున్న విలేకరులకు ఇళ్ల స్థలాలు అందజేయాలంటూ ఎప్పటినుండో ప్రభుత్వాలకు విన్నవిస్తూ వస్తున్నారని, గతంలో తాను ఫ్లోర్ లీడర్ గా ఉన్నప్పుడు విలేకరులు చేస్తున్న ఆందోళనలకు మద్దతు తెలిపి తాను అధికారంలోకి వస్తే పంపిణీ చేస్తానని మాట ఇచ్చానని, అన్నమాట ప్రకారం పట్టాలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకుపోతుందని, విలేకరుల సంక్షేమం కోసం తాము నిరంతరం పనిచేస్తామన్నారు. మిర్యాలగూడ అభివృద్ధిలో పార్టీలకతీతంగా అందరూ కలిసి రావాలని కోరారు. ఎంపీ రఘువీర్ రెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్, స్థానిక అధికారుల సహకారంతో మిర్యాలగూడ ను అభివృద్ధి పథంలో తీసుకుపోతామని అన్నారు. ఇంకా ప్లాట్లు అందనివారు ఎలాంటి దిగులు పడోద్దని, కొద్ది రోజుల్లోనే మిగిలిన అందరికీ న్యాయం చేస్తామన్నారు. సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ విలేకరులకు ఇళ్ల స్థలాల పంపిణీ చేసేందుకు రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా గొప్ప నిర్ణయం తీసుకున్నామని, దీనికి స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు పూర్తి సహకారం అందించడంతో పట్టాల పంపిణీ సాధ్యపడిందన్నారు. ఇదే చొరవ తో ఇందిరమ్మ ఇళ్లు కూడా మంజూరు చేసి అన్ని సౌకర్యాలతో జర్నలిస్టు కాలనీ ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ హర్షణీయమన్నారు. ఈ పంపిణీలో కృషిచేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఏఓ శ్రీనివాస్ శర్మ, తాహాసిల్దార్ సురేష్ కుమార్, డిటి రజనీకాంత్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, గోదాల జానకిరామ్ రెడ్డి, క్రికెటర్ జానీ, సీనియర్ విలేకరులు ఖాజా అమీదుద్దీన్, ఎండి అస్లాం, వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# "సంస్థాన్ " జెడ్పి పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రాలలోని ఉన్నత పాఠశాలల ను పరిశీలించారు. ఈ క్రమంలో సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలను పరిశీలనకు వచ్చే సమయానికి చీకటి పడింది. అయినా సరే తన వెంట ఆర్కిటెక్చర్ మురళి ని వెంట తీసుకువచ్చి పాఠశాల స్థలాన్ని పరిసరాలను పరిశీలించారు. వెయ్యి మంది విద్యార్థులు ఒకేచోట 12వ తరగతి వరకు చదువుకునే విధంగా ప్రభుత్వం క్లస్టర్ పాఠశాల లను అభివృద్ధి చేస్తున్నది. అందులో భాగంగా నూతన భవనాలను నిర్మించడానికి ప్రణాళికను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి రూపొందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలకు వస్తే దేవాలయానికి వచ్చే విధంగా విద్యార్థులు భావించేటట్లుగా పాఠశాల నిర్మాణం జరిపిస్తామన్నారు. అందుకే ప్రత్యేక ప్రణాళికలను తయారు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్, డిసిసి ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# మల్లేపల్లి లో ఘనంగా 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మల్లేపల్లి,ఆగస్టు 15, (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్లేపల్లి లో పలు ప్రభుత్వ కార్యాలయంలో, బంజార భవన్ లో, మల్లేపల్లి గ్రామపంచాయతీ లో జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించరు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, ప్రభుత్వాధికారులు మాట్లాడుతూ. మన స్వాతంత్ర్యం అనేకమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితం. ఈ రోజు మనం పొందిన హక్కులు, స్వేచ్ఛను కాపాడుకోవడం ప్రతి పౌరుని ధర్మం. అభివృద్ధి, సమానత్వం, ఐక్యత పథంలో దేశం ముందుకు సాగేందుకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పౌరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## స్వాతంత్ర దినోత్సవాన్ని మరిచిన కెనరా బ్యాంకు కార్యాలయం



**తుంగతుర్తి, ఆగస్టు 15,(ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని కెనరా బ్యాంకు సిబ్బంది స్వాతంత్ర దినోత్సవం జరుపుకోకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు విమర్శిస్తున్నారు. పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు జెండా ఎగిరేయగ,కెనరా బ్యాంకు వారు జెండా ఎగురవేయకపోవడం పట్ల విమర్శ లకు దారి తీస్తుంది.

## స్వయంభు దుర్గాదేవి అమ్మవారికి శ్రావణ శుక్రవారం అభిషేకం



**తుంగతుర్తి, ఆగస్టు 15,(ప్రజా జ్యోతి):**

శ్రావణమాసం మూడో శుక్రవారం సందర్భంగా మండల పరిధిలోని గనుగబండ గ్రామంలో కనకదుర్గమ్మ ఆలయంలో స్వయంబు దుర్గాదేవి అమ్మవారికి 108 జలబిందలతో భక్తులు జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండగాని వెంకటేశ్వర్లు-స్వప్న దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారిని ఆలయ అర్చకులు శ్రీకాంత్ పట్టుచీరలతో అలంకరించగా, భక్తులు అమ్మవారిని దర్శించుకుని వివిధ రకాల పూజలు చేశారు అనంతరం అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నల్లు రామచంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాయం ఝాన్సీ రాజి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల కమిటీ అధ్యక్షురాలు సత్తెమ్మ, పొట్ల శ్రీను, హనుమాన్ భక్తులు అబ్బ గాని రవి, వీరబోయిన లింగయ్య, భాష బోయిన వెంకన్న, శీగ శ్రీనివాస్, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ ఆధ్వర్యంలో 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నార్కట్ పల్లి, ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి ):**

మండల కేంద్రంలో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నార్కట్ పల్లి ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ అధ్యక్షుడు మద్రి యాదగిరి ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ పథకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బోడ వెంకన్న గౌడ్, బెల్లి దశరథ, ఉపాధ్యక్షుడు దొబ్బేటి కనకారావు, బత్తిని రవి, కోశాధికారి కొప్పు అంజన్



కుమార్ గౌడ్, ఆర్గనైజర్ వీరబాబు, ప్రచార కార్యదర్శి చిరంజీవి, శ్రవణ్, సంపత్, శంకర్, సురేందర్ రెడ్డి, ప్లంబర్ అధ్యక్షుడు ఈశ్వర్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ ఆధ్వర్యంలో 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



నార్కట్ పల్లి, ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి ): మండల కేంద్రంలో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నార్కట్ పల్లి ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ అధ్యక్షుడు మద్రి యాదగిరి ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ పథకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బోడ వెంకన్న గౌడ్, బెల్లి దశరథ, ఉపాధ్యక్షుడు దొబ్బేటి కనకారావు, బత్తిని రవి, కోశాధికారి కొప్పు అంజన్ కుమార్ గౌడ్, ఆర్గనైజర్ వీరబాబు, ప్రచార కార్యదర్శి చిరంజీవి, శ్రవణ్, సంపత్, శంకర్, సురేందర్ రెడ్డి, ప్లంబర్ అధ్యక్షుడు ఈశ్వర్ పాల్గొన్నారు.

### శాసన మండలి చైర్మన్ ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న జూనియర్ అసిస్టెంట్ మాజీద్

భువనగిరి,ఆగస్ట్15 (ప్రజాజ్యోతి)ప్రభుత్వం ఆధ్వర్యంలో,భువనగిరి పట్టణం లోని జూనియర్ కళాశాల,మైదానం లో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా,యాదాద్రి భువనగిరి జిల్లా మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న మాజీద్ ఉత్తమ సేవలను గుర్తించి ప్రశంస పత్రం అందజేసిన శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి,భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు,అడిషనల్ కలెక్టర్ వీర రెడ్డి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా మైనారిటీ వెల్ఫేర్ శాఖ తరపున మైనారిటీ లకు మంచి ఉత్తమమైన సేవలు అందించాలని కోరారు.



## సంస్థాన్ నారాయణపురం మండల ఎండిఓ, ఎంపీఓ లకు ఉత్తమ అవార్డులు

### ప్రశంసా పత్రాలు అందజేసిన శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం,**

ఆగస్టు 15, (ప్రజాజ్యోతి) : సంస్థ నారాయణపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రమోద్ కుమార్, ఎంపీ ఓ నరసింహారావు లకు యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయిలో ఉత్తమ అధికారులుగా ఎంపికయ్యారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శుక్రవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హను మంతరావు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందు కున్నారు. ప్రభుత్వ అధికారులుగా ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన ఒదుకు గాను ప్రభుత్వం గుర్తించి వీరికి ఉత్తమ అధికారులుగా ప్రశంసా పత్రాలను అందజేశారు.





## వాడవాడలా జాతీయ జెండాల ఆవిష్కరణ

**సంస్థాన్ నారాయణపురం,**

ఆగస్టు 15, (ప్రజాజ్యోతి) : 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా నిర్వహించారు. వాడ వాడలా జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. పాఠశాలల విద్యార్థులు గ్రామ వీధులలో తిరుగుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకల నినాదాలు చేశారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. మండల తహసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎండిఓ ప్రమోద్ కుమార్, పోలీస్ స్టేషన్లో ఎస్సై జగన్, గుజ్జా సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ దోడ యాదవ రెడ్డి, ఐదవ అంగన్వాడీ కేంద్రం వద్ద టీచర్ వై అరుణ, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ, బీజేపి పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షుడు సుర్వి రాజు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, శాలివాహన సంఘం వద్ద అధ్యక్షుడు చిలువేరు నరసింహ, అంబేద్కర్ సంఘం వద్ద అధ్యక్షుడు కట్ట గాలిబ్ రోసన్, వివిధ కుల సంఘాలు, యువజన సంఘాలు, పాల కేంద్రాల వద్ద అ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లను పండ్లను పంపిణీ చేశారు. వివరించారు. తనకు నెలకు 5000 చొప్పున వచ్చే వేతనాన్ని కోసం అందజేశారు.



# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని వినియోగంలోకి తేవాలి

**క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగర వేయకపోవడం శోచనీయం....**

**మల్లెపాక సాయిబాబా... బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి**

**తుంగతుర్తి, ఆగస్టు 15, (ప్రజా జ్యోతి):**



కోటి రూపాయల నిధులతో నియోజకవర్గ కేంద్రంలో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే వినియోగించుకోకపోవడం శోచనీయమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు మాట్లాడుతూ... ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్మించాలని నాడు అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నాలు ఉద్యమాలు చేశామని అన్నారు. దీంతో తమపై పోలీసులు కేసులు నమోదు చేశారని ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నామని అన్నారు. కొట్లాడి సాధించి తెచ్చుకున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 79 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేయకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికే ఈ క్యాంపు కార్యాలయాన్ని గత ఎమ్మెల్యే, ప్రస్తుతం ఎమ్మెల్యే ఇద్దరు ప్రారంభోత్సవం చేశారని అన్నారు. ప్రస్తుత క్యాంపు కార్యాలయము వినియోగించుకోకపో వడంతో అసాంఘిక శక్తులకు కార్యాలయంగా మారే ప్రమాదం ఉందని అన్నారు. గత పాలకులు క్యాంపు కార్యాలయాన్ని తిరుమలగిరిలో ఏర్పాటు చేయాలని సంకల్పిస్తే తుంగతుర్తి ఆత్మగౌరవం కోసం పార్టీలకతీతంగా ఉద్యమం చేపట్టి అనేక కేసులను ఎదుర్కొని చివరికి తుంగతుర్తిలో క్యాంపు కార్యాలయాన్ని సాధించుకున్నామన్నారు. కానీ సాధించుకున్న క్యాంపు కార్యాలయం వినియోగంలోకి రాకపోవడంతో ఇటు తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్, అర్వపల్లి మండలాల ప్రజలకు ఇబ్బందిగా ఉందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోటి రూపాయల నిధులతో నిర్మితమైన క్యాప్ కార్యాలయం వినియోగంలోకి వచ్చే విధంగా చూడాలని ఆయన కోరారు. లేనియెడల అఖిలపక్షం ఆధ్వర్యంలో మరో పోరాటానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**అనంతగిరి, ఆగస్టు 15 ప్రజా జ్యోతి:**

మండల పరిధిలో 79వ స్వాతంత్ర దినోత్సవ పర్వదినం సందర్భంగా అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిపారు అధ్యక్షులు జెండా ఎగురవేసి మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ విశిష్టతను వివరించారు ఇట్టి కార్యక్రమం లో సీనియర్ నాయకులు గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు బానోతు బాబు నాయక్, గుర్రం వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు డేగ కొండయ్య, అనంతగిరి మాజీ సర్పంచ్ వెనేపల్లి వెంకటేశ్వర్లు, మొగలాయకోట గ్రామ శాఖ కిరణ్ రెడ్డి, మొగలైకోట మాజీ ఉపసర్పంచ్ వీరబాబు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు దస్తగిరి, ఎక్స్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్, వాయిల సింగారం మాజీ సర్పంచ్ పున్నయ్య, గొండ్రియాల గ్రామ శాఖ గొట్టముక్కల బాబురావు, కిష్టాపురం గ్రామ శాఖ జ్ఞానేందర్ రెడ్డి, వాయిల సింగారం గ్రామ శాఖ కంటూ వేణు , కిష్టాపురం మాజీ సర్పంచ్ కత్రం నాగేందర్ రెడ్డి అనంతగిరి గ్రామ శాఖ సత్యానందం, పాల్గొన్నారు..

# విద్యార్థులు కష్టంతో కాదు ఇష్టంతో చదవండి

**రామన్నపేట ఆగస్టు 15 ప్రజా జ్యోతి**

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు.గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రాథమిక విద్య పునాది లాంటిదని విద్యార్థిని,విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలని బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదిగి మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే విద్యే ప్రధాన ఆయుధమని తెలిపారు. అనంతరం వాలంటరీ ఉపాధ్యాయ వేతనం కొరకు 50వేల రూపాయలు విరాళంగా ప్రకటించారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి ఆండ్రాయిడ్ మోడల్ టీవీ పాఠశాలకు తన సొంత నిధులతో అందిస్తానని తెలిపారు. ఇడం స్వరూప సేవా సంస్థ వ్యవస్థాపకులు ఇడెం శ్రీనివాస్ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు టై,బెల్టులు బహుకరించారు. తూడి మురళీధర్ విద్యార్థినీ విద్యార్థులకు పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ వర్గం మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# ఉత్తమ సేవా ప్రశంస పత్రం అందుకున్న ఎస్ ఐ అజ్మీరా రమేష్

**మల్లేపల్లి, 15 ఆగస్ట్, (ప్రజాజ్యోతి ):**



మల్లేపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అజ్మీరా రమేష్ ఉత్తమ పోలీస్ సేవ ప్రశంస పత్రం అందుకున్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖలోని వివిధ భాగాల్లో పోలీస్ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మల్లేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ( ఎస్ఐ) రమేష్ కు రాష్ట్ర రోడ్లు మరియు భావనలు మరియు సినిమాటోగ్రాఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ, జిల్లా యస్పి శరత్ చంద్ర పవర్ మరియు జిల్లా అధికారుల చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంస పత్రం, అవార్డు అందుకున్నారు. మండలంలో పలు సేవా రెవెన్యూ డివిజన్ కేంద్రంలో పలు సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. అంతేగాక స్థానిక సమస్యలు తెలుసుకుని వారికి అండగా నిలిచారు. ఉత్తమ సేవ ప్రశంస పత్రం అందుకున్న సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమేష్ కు స్థానికులు ప్రజాప్రతినిధులు , నాయకులు , అభినందనలు తెలిపారు.

# 200 జాతీయ జెండాలతో భారీ ర్యాలీ

**కోదాడ టౌన్,ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):**

కోదాడ, 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్యమేవ జయతే సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక నాదెళ్ళ సత్య అనంతలక్ష్మి నిలయము నుండి 100 అడుగుల జాతీయ జెండా వరకు 20 ట్రాక్టర్లు 200 బైకులతో అమరులైన స్వతంత్ర సమరయోధులకు, అమరులైన సైనికులకు, దేశానికి వెన్నుముకైనా రైతన్నలకు సంఘీభావంగా రిటైర్డ్ ఆర్మీ వారితో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాదెళ్ళ బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో, తెలంగాణ రాష్ట్ర తొ లి మలి దశల ఉద్యమంలో, అలు పెరగక పోరాడిన దేశ పోరు కెరటాలకు,స్వేచ్ఛా పిపాసుల కు,ఆత్మగౌరవ పతాకాలకు, త్యాగ ధనులకు,స్వాతంత్ర్య సమరయో ధులకు, అమరవీరుల కుటుంబా లకు, కర్షక, కార్మికులకు 79వ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియ జేశారు. రెండు శతాబ్దాలపాటు జరిగిన మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో, నవయువకులు ఉరికొ య్యలనెక్కారు, చెరసాలల్లో బంధీ లు చేయబడ్డారు, ఒకవైపు శాంతి యుత పోరాటం, మరోవైపు గెరిల్లా యుద్ధ తంత్రాలు, మిలటరీ ఆపరే షన్లతో బ్రిటీష వారితో ఊపిరి సల పని పోరాటాలు చేశారు. ఈ దేశ బానిస సంకెళ్లను తెంచిన ఎందరో పోరాట యోధుల త్యాగఫలం మ నం అనుభవిస్తున్న ఈ స్వాతం త్ర్యం. మహాత్మాగాంధీ, నేతాజీ సుభాష్



చంద్రబోస్, సర్ధార్ వల్లభాయ్ పటే ల్,భగత్ సింగ్, జవహర్ లాల్ నె హ్రూ, బాబు రాజేంద్ర ప్రసాద్ వంటి ఎందరో మహనీయుల పోరుఫలితం ఈనాటి మన స్వాతంత్ర్యం. భారత రాజ్యాంగ శిల్పంలో ప్రపం చంలోని మానవతా సూత్రాలన్నీ ఇమడ్చడమే కాదు, భారత దేశాన్ని.. ప్రపంచపటంలో లౌకిక ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిన ఘనత మనబాబాసా
-హెబ్ బీఆర్ అంబేద్కర్ ది. వారి స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ ర్యాలీలో 200 జాతీయ జెండాలు దేశభక్తి పాటలు పలువురిని ఆకర్షించాయి

# ఆగ్రో ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు.

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అధ్యక్షులు షేక్ జావిద్.**

**మహనీయుల త్యాగాల ఫలితమే స్వతంత్ర దినోత్సవం .**

**గౌరవ అధ్యక్షులు గులాం జాఫర్.**

**దేవరకొండ, ఆగస్టు 15(ప్రజా జ్యోతి)**

దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అధ్యక్షులు షేక్ జావిద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం ఆగ్రో ఎంప్లాయిస్ కుటుంబ సభ్యులకు మరియు దేశ ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ జావిద్ మాట్లాడుతూ మన దేశ చరిత్రలో ఎంతో గర్వకారణమైన, భావోద్వేగభరితమైన రోజు ఇది.1947 ఆగస్టు 15న మన దేశం బ్రిటిష్ వలస పాలన నుంచి విముక్తి పొందింది. మహాత్మా గాంధీ , నేతాజీ సుభాష్ చంద్రబోస్ , భగత్ సింగ్ , సర్దార్ వల్లభభాయ్ పటేల్ , జవహర్లాల్ నెహ్రూ వంటి అనేక మహనీయులు తమ ప్రాణాలను, కుటుంబాలను త్యాగం చేసి మనకు ఈ స్వేచ్ఛను సంపాదించి పెట్టారని ఆ మహనీయుల అడుగుజాడల్లో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ప్రతి భారత పౌరుడు దేశం పట్ల బాధ్యతగా మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గులాం జాఫర్, గౌరవ ముఖ్య సలహాదారులు వెంకట్రామయ్య, ఆంజనేయులు ,ఉపాధ్యక్షులు సుధాకర్, కార్యదర్శి స్వామి, కోశాధికారి రాము సహాయ కార్యదర్శి అఖిల్, ఉప కోశాధికారి జెల్ల వెంకటేష్ సోషల్ మీడియా ఇంచార్జ్ నాగరాజు , ప్రజా జ్యోతి రిపోర్టర్ జెట్టి శంకర్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ మోహన్ రెడ్డి రమేష్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మునగాల ఆగస్టు 15(ప్రజా జ్యోతి):-



మునగాల మండల వ్యాప్తంగా శుక్రవారం భారత 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పార్టీ కార్యాలయాలలో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించి మూడు రంగుల జెండాను అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఎగురవేశారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఎమ్మార్వో చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి బుంగరాజు, మండల శాఖ గ్రంథాలయం వద్ద అనంతుల శ్రీను, సహకార సొసైటీ వద్ద సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ చంద్రశేఖర్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కొప్పుల జయపాల్ రెడ్డి మరియు మండల పరిధిలోని పాఠశాలలలో, అంగన్వాడి సెంటర్లలో, మరియు ఇతర కార్యాలయాలను ఆయా శాఖ అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, వ్యవసాయ అధికారి బుంగరాజు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, మునగాల గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్, ఎంపీఓ నరేష్, సహకార సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఉప్పుల జానకి రెడ్డి,ఉప్పుల యుగంధర్ రెడ్డి,మునగాల మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్ , గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము వీరరావు,గండు అంజయ్య కాసర్ల శ్రీను కాసర్ల వెంకట్ గంధం సైదులు, కొండా రామాంజి, గుండు నాగేశ్వరరావు, మండల (శ్రీను ఆర్.ఎం.పి),మండవ శ్రీను ( గాలి మిషన్), ఎండి రషీద్, లంజపల్లి శ్రీను, చింతకాయల నాగరాజు, మరియు ఆయా శాఖల ఉద్యోగులు ,తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ అంగన్వాడి టీచర్ గా రాజేశ్వరి



మునగాల ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):-

మునగాల మండలం రేపాల అంగన్వాడి-2 టీచర్ రాజేశ్వరి ఉత్తమ అంగన్వాడీ టీచర్ గా జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న రాజేశ్వరిని ఐసిడిసి సూపర్వైజర్ శ్రీలత, గ్రామ పెద్దలు అభినందించారు.

## సూర్యాపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



సూర్యాపేట టౌన్,ఆగస్టు 15(ప్రజాజ్యోతి):

సూర్యాపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భూక్య అము ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దేశోజు ఉపేంద్ర చారి,కోశాధికారి సురభి సతీష్,ఉపాధ్యక్షులు వేముల సీతయ్య,దీగూటి క్రిష్ణసాయి,సహాయ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, తండు నరేష్,సంయుక్త కార్యదర్శి ఎర్పుల శ్రీశైలం,గుండు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ పాలకవర్గాల పదవీకాలం పెంపు పట్ల హర్షం

అనంతగిరి, ఆగస్టు 15 ప్రజాజ్యోతి:



మండల పరిధిలోని అనంతగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గాల గడువు పెంపు పట్ల హర్షం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గ గడువును గతంలో ఆరు నెలలు పొడిగించి, తిరిగి మరో ఆరు నెలలు పెంచుతు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని అనంతగిరి పిఎసిఎస్ డైరెక్టర్ బోడపుడి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు కాలపరిమితి పెంపునకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహకార సంఘ మంత్రి తుమ్మల నాగేశ్వరావు,పౌరసరఫరాలు మరియు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపినారు

## ఢిల్లీ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో మునగాల విద్యార్థి



మునగాల ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):-

ఢిల్లీలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న వల్లోజు అశ్విత్ తేజ. దేశవ్యాప్తంగా రక్షణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విజ్ పోటీ పోటీలు నిర్వహించగా 2 లక్షల మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కోదాడ తేజ విద్యాలయలో 9వ తరగతి చదువుతున్న వల్లోజు అశ్విత్ తేజకు అరుదైన గౌరవం లభించింది.

## గోల్కొండ కోటలో మోగిన సతీష్ డప్పు దరువు

గరిడేపల్లి,ఆగస్టు 15(ప్రజాజ్యోతి):



రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గోల్కొండ కోటలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ డప్పు కళాబృందం వారి మహిళా డప్పు కళాకారులు పాల్గొని చక్కని ప్రతిభను కనబర్చారు.తెలంగాణ రాష్ట్ర తరపున తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డా.,హరికృష్ణ మామిడి సహకారంతో,అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందె భాస్కర్ సౌజన్యంతో గోల్కొండ కోటలో డప్పులా దరువు ప్రదర్శన చేయటం సంతోషకారం అని అన్నారు.నారీశక్తిలో భాగంగా మహిళలే డప్పులు కొట్టడం పల్లెటూరు నుండి రాష్ట్ర రాజధాని గోల్కొండ కోట హైదరాబాద్లో డప్పు కొట్టడం ఆనందంగా ఉందని మాస్టర్ అమరవరపు సతీష్ అన్నారు.ఈ వేడుకల్లో కల్పనా, స్వరూప,భువన, అపర్ణ,నాగమణి, వీరబాబు, శోభన్, గంగ,వెంకటమ్మ, కుమారి, సంజయ్ ,నిర్మల తది తరులు పాల్గొన్నారు.

## పండుగలా పంద్రాగస్టు...

నిడమనూరు,ఆగస్టు 15(ప్రజాజ్యోతి)



:పండుగలా పంద్రాగస్టు నిర్వహించారు.వాడవాడలా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శు క్రవారం నాగార్జునసాగర్ నియోజకవర్గంలో మండలాల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. నిడమనూరు మున్సిపల్ కోర్టు జడ్జి స్వప్న, తహశీల్దార్ కార్యాలయం వద్ద జంగాల కృష్ణయ్య , నిడమనూరు మార్కెట్ వద్దకు చెర్మన్ అంకతి సత్యం,ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపిడిఓ వెంకటేశం, పోలీస్ స్టేషన్లలో ఎస్సై సురేష్, నిడమనూరు సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ విరిగినేని అంజయ్య , వెనిగండ్ల పిఏసిఎస్ వద్ద కొప్పోలు వెంకటరామారావు, ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ అరవింద్, విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈ శరత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షుడు అంకతి సత్యం,గ్రామ పంచాయతీల వద్ద సెక్రెటరీ లు, పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి కేంద్రాల వద్ద టీచర్లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతిపిత 'మహాత్మాగాంధీ. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల చిత్రప టాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపు కున్నారు. మహనీయుల త్యాగనిరతిని కొనియాడారు. అనంతరం వాడవాడలా జాతీయ పతాకాలను ఆవిష్కరించి పాఠశాలల విద్యార్థులు గ్రామవీధులలో తిరుగుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకల నినాదాలు చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

" కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే బీర ఐలయ్య

ఆలేరు, ఆగస్టు 15(ప్రజా జ్యోతి): 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఆలేరు పట్టణంలోని ఇందిరా కాంగ్రెస్ భవనంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం మన పూర్వీకుల త్యాగాలు ఫలితం అని, దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం ఏ ఎజాజ్, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# లింగం కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ సేవలు అభినందనీయం








**అనంతగిరి ఆగస్టు 15 ప్రజాజ్యోతి :**

లింగం కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని డాక్టర్ సుబ్బారావు అన్నారు. 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా లింగం కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ ను మండల పరిధిలోని మొగలాయి కోట గ్రామంలో ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలకు ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ సిస్టమ్ బహుకరించారు. ఈ సందర్భంగా డా.సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులకు తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ సిస్టమ్ అందజేయడమే కాక జీవిత కాలం ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ సిస్టమ్ భాధ్యత తీసుకోవడం హర్షణీయం అన్నారు . సామాజిక సేవా కార్యక్రమాలు నిర్విరామంగా అందించే లక్ష్యంతో ఫౌండేషన్ ప్రారంభించడం శుభపరిణామం అన్నారు. లింగం కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ ప్రారంభంకు ముందే వారి జ్ఞాపకార్ధంగా వారసులు గ్రామంలో 5లక్షల వ్యయంతో కళావేదికను నిర్మించడమే కాకుండా గ్రామంలో ఓ పేద కుటుంబానికి చెందిన వ్యక్తికి ఆరోగ్య ఖర్చులను అందజేసి ఆ కుటుంబానకి ఆసరాగా నిలబడ్డారన్నారు. చేయూత సేవలు మాటల్లో చెప్పలేనిదని, చేతుల్లో చేసి చూపించడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ పేరుతో పేదల కుటుంబాలు వెలుగులు నింపుతూ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజలందరి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. లింగం కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ లింగం రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల స్ఫూర్తితో, లింగ, యమున, జయరెడ్డి సహకారంతో పేదలకు చేయూత అందించాలనే ఫౌండేషన్ స్థాపించినట్లు ఆయన తెలిపారు. నిస్వార్థ సేవే ఏకైక నినాదంతో ఫౌండేషన్ కార్యకలాపాలు కొనసాగుతాయని అన్నారు. మత, కుల, రాజకీయ నేపథ్యంతో సంబంధం లేకుండా కేవలం సమాజ సేవ కోసం ఆవిర్భావించిన ఫౌండేషన్ అందుకు అనుగుణంగానే సేవా తత్పరతను చాటిచెబుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, సింగారెడ్డి నారాయణరెడ్డి, సింగారెడ్డి రోషి రెడ్డి, గాయం అప్పి రెడ్డి, సింగారెడ్డి శివనారాయణ రెడ్డి, కోంద్రు అనిల్, లింగ హనుమారెడ్డి, జయరాజు ,శ్రీకాంత్, మధు, వెంకటేశ్వర్లు, లింగా జానికమ్మ, లింగ రామతారక, వెనెపల్లి చంద్రావు, రెడ్డి, లింగా బిక్షం రెడ్డి

# జర్నలిస్ట్ సోదరులు భువనగిరి బ్రదర్స్

## ఎండి ఇస్తియాక్ ఎండీ ఇంతియాజ్, ఆధ్వర్యంలోగర్భిణీ స్త్రీలకు, వికలాంగులకు ఉచిత ఆటో సర్వీస్ పథకాన్ని

## ప్రారంభించినశాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

## భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి, ఆగస్ట్ 15**

ప్రజాజ్యోతి జర్నలిస్ట్, సోదరులు భువనగిరి, బ్రదర్స్ ఎండీ ఇస్తియాక్ అహ్మద్, ఎండీ ఇంతియాజ్ అహ్మద్ జన్మదినాన్ని, పురస్క రించుకొని, ప్రభుత్వం, ఆధ్వర్యంలో 15వ ఆగస్ట్ స్వతంత్ర, దినోత్సవాల సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లొ నిర్వహించే వేడుకల్లో, నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కమిషన్, మరియు మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శి లు, ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ఎండీ ఇస్తియాక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి లొ చికిత్స పొందే గర్భిణీ, స్త్రీలకు మరియు, వికలాంగులకు, బాలలకు, భువనగిరి పట్టణ వ్యాప్తంగా ఉచిత ఆటో సర్వీస్ పథకాన్ని శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి, భువనగిరి, నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం, అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిధులు గా విచ్చేసి వారి చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసన మండలి చైర్మన్ భువనగిరి ఎమ్మెల్యే మాట్లాడుతూ, జర్నలిస్ట్ సోదరులు సోషల్ యాక్టివిస్ట్ హ్యూమన్ రైట్స్ అధ్యక్ష కార్యదర్శి లు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ఎండీ ఇస్తియాక్ అహ్మద్ లు కరోనా కష్ట కాలం లొ కుల మతాలకు అతీతంగా ఉచితంగా యాదాద్రి జిల్లా వ్యాప్తంగా గత అనేక సంవత్సరాలుగా నిరుపేదలకు, ఆక్సీజన్ సిలిండర్ లు, అందజేయడం నిత్యవసర సరుకులు అందించడం, విద్యార్థులకు ఫీజులు చెల్లించడం ప్రతి సంవత్సరం రంజాన్ లొ రేషన్ కిట్స్ ఇవ్వడం తొ పాటు నగదు డబ్బులను అందజేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా ఇప్పుడు గర్భిణీ స్త్రీలకు వికలాంగులకు, నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో ఉచిత ఆటో సర్వీస్ ను ప్రారంభం చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. మరియు జర్నలిస్ట్ లుగా ఉంటూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు, ప్రజలను తమ వార్త సమాచారం తొ జాగృతం చేస్తూ. మంచి పేరు సంపాదించుకున్న వారికి జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతూ, ఇక ముందు కూడ వారి సేవ కార్యక్రమాలు కొనసాగాలని మనసారా ఆశీర్వదించి అభినందనలు తెలిపారు. అలాగే ప్రభుత్వ పరంగా మా పరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లొ విశిష్ట అతిదులుగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు, అడిషనల్ కలెక్టర్ వీర రెడ్డి, ఆర్డీఓ కృష్ణ రెడ్డి గార్లు మాట్లాడుతూ జర్నలిస్ట్ లుగా సోదరులు మంచి గుర్తింపు తెచ్చుకొని, సేవ కార్యక్రమాలు చేయడం గొప్ప విషయమని అభినందించారు. ఈకార్యక్రమం లొ గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ, డీసీపీ ఆకాంక్ష్ యాదవ్, ఏసీపీ రాహుల్ రెడ్డి తహసీల్దార్ అంజిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్వర్లు, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్ పీసీసీ మెంబర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్ 27వ వార్డు, మాజీ కౌన్సిలర్లు నాజిమా సలావొద్దీన్, లయీా క్ అహ్మద్ టీమ్ మెంబర్స్ ఇమ్రాన్ ఖాన్ ఎండీ ఇర్ఫాన్, షకీల్ పాల్గొన్నారు..



# రిటైర్డ్ ఆర్మీ హవల్దార్ దామోదర్ రాజుకు ఘన సన్మానం

**ఆలేరు, ఆగస్టు 15(ప్రజా జ్యోతి):**

79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా దేశానికి విశిష్ట సేవలందించిన రిటైర్డ్ ఆర్మీ హవల్దార్ వైశ్యరాజు దామోదర్ రాజు కు రాజు సార్ ఆర్మీ ట్రైనింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో బుధవారం ఆలేరు పట్టణంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమునకు హాజరైన ముఖ్య అతిధులు మాట్లాడుతూ మాట్లాడుతూ %-% వీరజవాన్ల త్యాగమే దేశ గౌరవానికి మూలం. వీరసైనికుల సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి పౌరుడి కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పుట్ట మల్లేష్ గౌడ్, మంగ నర్సింహులు, బండి నాగయ్య, గ్యాదపాక నాగరాజు, చోల్లేటి కనకభూషణం, సారాబు సంతోష్ గుప్తా, పంతం కృష్ణ, జింకల రామకృష్ణ యాదవ్, బేతి రాములు, శికిలం శ్రీనివాస్, కటకం రాజు, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# కుర్రి సీతారాములు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ

**కోదాడ టౌన్, ఆగస్టు 15(ప్రజా జ్యోతి):**

79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోదాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుర్రి సీతారాముల జ్ఞాపకార్థం వారి కుమారుడు కర్రి నాగరాజు అనంతగిరి మండలం బొజ్జగూడెం తండా గ్రామ ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ బ్యాగులను పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు చేతుల మీదగా బ్యాగులను పంపిణీ చేశారు. సీతారాముల జ్ఞాపకార్థం వారి కుమారుడు నాగరాజు వారి కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల ఎంపీడీవో పాండురంగన్న, పాఠశాల ఉపాధ్యాయులు, నెమ్మది దేవమని, తమ్ముడు రవి కిరణ్ పాల్గొన్నారు.





# ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**తుర్కపల్లిమండలం, ఆగస్టు 15(ప్రజా జ్యోతి)**

తుర్కపల్లి మండల కేంద్రంతోపాటు, అన్ని గ్రామాల్లో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, పశు వైద్యశాలలో డాక్టర్ రామచంద్రారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రుచిరా రెడ్డి ,పోలీస్ స్టేషన్లో ఎస్సై తక్యుద్దీన్, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏఈ బిక్షపతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాలలో



ప్రధానోపాధ్యాయురాలు అరుణ రెడ్డి, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం రమణ, గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శైలజ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో కరస్పాండెంట్ దశరథ గౌడ్, పడాల హైస్కూల్లో హెచ్ఎం నర్సింహారెడ్డి,అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లు, శ్రీ గురు రాఘవేంద్ర ఆటో యూనియన్ కార్యాలయంలో అధ్యక్షుడు గుండెబోయిన బల రాం ,అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు అన్ని గ్రామాల్లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్ర అధికారులు పాల్గొన్నారు.

# మహిళలకు టర్మ్ పాలసీ.. శుభ్ శక్తి

**ఇండిపెండెన్స్ డే సందర్భంగ టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సరికొత్త కొత్త పాలసీ**

**గరిడేపల్లి,ఆగస్టు 15(ప్రజా జ్యోతి):**



అన్ని రంగాల్లోనూ తమ శక్తిని చాటుతున్న భారతీయ మహిళల కోసం ప్రత్యేకంగా శుభ్ శక్తి పేరుతో టర్మ్ ఇన్సూరెన్స్ ప్లాన్ను టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఆవిష్కరించింది.మహిళల జీవితంలోని ప్రతి దశలోనూ ఆర్థిక అవసరాలకు తగ్గట్లుగా,సమగ్ర రక్షణ కల్పించే విధంగా దీన్ని తీసుకొచ్చింది. తమ కుటుంబానికి ఆర్థిక రక్షణ కల్పించేందుకు ఇది తోడ్పడుతుంది.సాధారణ టర్మ్ పాలసీ తరహాలోనే పనిచేసినప్ప టికీ,మహిళల కోసం కొన్ని ప్రత్యేక వెసులుబాట్లు ఉన్నాయి.బిడ్డ పుట్టిన తర్వాత 12 నెలల పాటు ప్రీమియం హాలిడే వర్తిస్తుంది.పాలసీ వ్యవధిలో రెండుసార్లు దీన్ని అందిస్తారు. పురుషులతో పోలిస్తే మహిళలకు 15 శాతం ప్రీమియం తక్కువగా ఉంటుంది.పాలసీ కొనసాగినన్ని రోజులూ ఇది వర్తిస్తుంది.ఒంటరి తల్లులకు ప్రీమి యంలో 15 శాతం రాయితీనిస్తుంది మహిళలకు ప్రత్యేకమైన వ్యాధులకూ వర్తించేలా దీన్ని తీసుకొచ్చారు.ఏడాది కి ఒక్కసారి వైద్య పరీక్షల్లాంటివీ ఉంటాయి. ప్రమాదవశాత్తూ జీవిత భాగస్వామి మరణిస్తే అప్పటి నుంచి తదుపరి ప్రీమియాలు చెల్లించాల్సిన అవసరం లేకుండా ప్రీమియం వెయి వర్ వెసులుబాటు ఉంది.చైల్డ్ ఎడ్యుకేషన్ బెనిఫిట్ కలదు. సీనియర్ ఇన్సూరెన్స్ స్పెషలిస్ట్
నూకల రాంరెడ్డి 9014693548

# ఆలేరు లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు:

ఆలేరు, ఆగస్టు 15(ప్రజా జ్యోతి):ఆలేరు పట్టణంలో 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని వివిధ సంఘాలు, సంస్థలు ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రాంగణంలో జెండావిస్కరణ జరిగింది. సంఘం అధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ మన స్వేచ్ఛ, సమానత్వం వీరుల త్యాగఫలమని గుర్తుచేశారు. యువత దేశ అభివృద్ధిలో ముందుండాలని, భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదాన్ని గుండెల్లో నిలుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ చింతకింది మల్లేశం, బేతి రాములు, గట్టు రాజు, గుజ్జ అశోక్ తదితరులు పాల్గొనగా,భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆలేరు మండల కార్యాలయం వద్ద సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ జెండావిస్కరించి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లైనా పేదరికం ఇంకా కొనసాగుతోందని పేర్కొన్నారు. రాజ్యాంగంలో అంబేద్కర్ కలలుగన్న భావజాలాన్ని అమలు చేయాలని, ప్రజలకు మెరుగైన వైద్యం, విద్య, గూడు, గుడ్డలు అందేలా ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి కనకయ్య, పోతు ప్రవీణ్, బొడ్డు ఆంజనేయులు, జానమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు. ప్రేమ సేవా సధనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శారాజీపేటలో మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్ రావ్ జెండా ఆవిష్కరించారు. అనంతరం సబ్ స్టేషన్ సమీపంలో హరిత హారం కార్యక్రమంలో భాగంగా వంద మొక్కలు నాటారు. అమరులను స్మరించుకుంటూ, వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జూలుకుంట్ల రాంగోపాల్ రెడ్డి, మంత్రి దేవేందర్, కంతి మహేందర్, మహమ్మద్ కుర్షీద్ పాషా, మహమ్మద్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**దాతల సహాయం పాఠశాల ప్రగతి పథం**

**గరిడేపల్లి,ఆగస్టు 15(ప్రజా జ్యోతి):**

శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడే పల్లి మండలం సర్వారం ఎంపి యుపిఎస్ పాఠశాలలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలను పురస్కరించుకొని పాఠశాల అభివృద్ధికి దాతలు సహాయ సహకారాలు అందించారు.మాజీ ఎంపీపీ భీమపంగు సోమమ్మ కుమారుడు శ్రీనివాస్ పాఠశాల అభివృద్ధికి 50000 రూపాయలు, మైలా సీతయ్య 20000 రూపాయలు విలువగల స్పోర్ట్స్ డ్రెస్సులు, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ గొట్టం నరసింహారావు ఆటల పోటీల బహుమతులు,జవ్వాజి నాగరాజు గుర్తింపు కార్డులు,మాజీ సర్పంచ్ గుమ్మడేల్లి అంజయ్య మైక్ సెట్ పాఠశాలకు ఇస్తా అని హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధికి దోహదపడుతున్న దాతలను పలువురు ప్రశంసించారు. భీమపంగు సోమమ్మ,మాజీ సర్పంచులు సాముల వెంకటరెడ్డి, కర్నాటి నాగిరెడ్డి,గుమ్మడెల్లి అంజయ్య,బరిగల వీరయ్య,మాజీ ఎంపీటీసీ బైరెడ్డి



శ్రీనివాసరెడ్డి,మైలా సీతయ్య,గ్రామ కార్యదర్శి నాగరాజు,సోమిరెడ్డి రాంరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేకల రాజారావు,ఉపాధ్యాయు లు ఎమ్.గోవిందు, బి .సైదులు, ఎస్.వెంకటేశ్వర్లు, డి.మల్లారెడ్డి, పాఠశాల సిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలో ఎగిరిన త్రివర్ణ పతాకాలు

చౌటుప్పల్, ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి ) : భారత 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలను శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. వాడవాడలో జాతీయ పతాకాలను ఎగురవేశారు. ప్రధానంగా చౌటుప్పల్ కోర్టు ముందు జూనియర్ సివిల్ జడ్జి మహంతి వైష్ణవి, ఆర్డీవో కార్యాలయం ముందు ఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఎసిపి కార్యాలయం ముందు ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి, మార్కెట్ ఆఫీస్ ముందు చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మండల పరిషత్ కార్యాలయం ముందు స్పెషల్ ఆఫీసర్ రవీందర్, మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు ఏవో ముత్యాల నాగరాజు, మున్సిపల్



కార్యాలయం ముందు కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి, సింగిల్ విండో కార్యాలయం ముందు కార్యదర్శి వై రమేష్, ప్రభుత్వ ఆసుపత్రి ముందు డా. అలివేలు, బాలికల గురుకుల పాఠశాల ముందు ప్రిన్సిపాల్ స్మిత, పోలీస్ స్టేషన్ ముందు ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు ఇన్స్పెక్టర్ విజయ్ మోహన్, బిఆర్ఎస్ కార్యాలయం ముందు పార్టీ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, బిజెపి కార్యాలయం ముందు మండల పార్టీ అధ్యక్షుడు కైరంకొండ అశోక్, ట్రినిటి స్కూల్ ముందు ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, పార్టీల కార్యాలయాల ముందు ఆ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు, స్వచ్ఛంద సంస్థల ముందు ఆ సంస్థల ప్రతినిధులు, గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పలు విద్యాసంస్థలలో విద్యార్థులకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. దేవలమ్మ నాగారం ఉన్నత పాఠశాలలో ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ ఆది మా విష్ణు దేవాలయం కమిటీ చైర్మన్ వరకాంతం విలువైన బహుమతులు అందజేయగా,ఆరెగూడెం ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన ఎన్నపల్లి శ్రీకాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి సోదరులు రూ. 60 వేల విలువైన 100 స్పోర్ట్స్ డ్రెస్ మాజీ సర్పంచ్ కాటేపల్లి శేఖర్ గౌడ్ ప్లేట్లను పంపిణీ చేశారు.

# కోదాడ పెటిక హాస్టల్ నందు ఘనంగా జరుపుకున్న 79 వ స్వతంత్ర దినోత్సవం

**కోదాడ టౌన్,ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):**

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన హాస్టల్ అధ్యక్షులు డా %శ్రీశ్రీ% హసానాబాద రాజేష్ అతిధులకు స్వాగతం పలికిన ముఖ్య కార్యదర్శి సుందరి వెంకటేశ్వర్లు స్వాగతోపన్యాసంచేసినగౌరవఅధ్యక్షులుపాయిలికోటేశ్వర్రావు, ముఖ్య అతిధి గా పాల్గొన్న కోదాడ పెటిక కల్యాణ మండప నిర్మాణ అధ్యక్షులు శ్రీ పాయిలి సత్యనారాయణ కి హాస్టల్ కమిటీ వారు ఘనంగా సన్మానించి గౌరవించారు. హాస్టల్ కమిటీ కందుల చంద్రశేఖర్ , గుండు అనురాధ , ,ముతినేని కోటేశ్వర్ రావు , వనం నగేశ్వర్ రావు ,పత్తిపాక కృష్ణ గార్లతో పెద్దలు అంకతి అప్పయ్య , పుల్లూరి అచ్చయ్య , బొలిశెట్టి కృష్ణయ్య , రామినేని శ్రీనివాస్ , తొగరు రమేష్ , తిపిరి శెట్టి రాజు , రామినేని సత్యనారాయణ , దొంగరి శ్రీనివాస్ రావు , బోలిశెట్టి వెంకటేశ్వర్లు , పాయిలి కృష్ణయ్య , పాయిలి వెంకటనారాయణ ,మద్దనపల్లి నర్సింహారావు , బత్తిని కృష్ణ , నిగిడాలా వీరయ్యగారు



,కీత శ్రేనివాసరావు (కే. ఎస్ ) , బియ్యల రవి , తిపిరి శెట్టి కృష్ణ , తీపిరిశెట్టి దశరథ , తీపిరిశెట్టి శ్రీనివాస్ , నిగిడాలా వెంకటేశ్వర్లు , బరపటి కోటేశ్వర్ రావు , గుండా యాదగిరి , కొక్కు రామకృష్ణ పత్తిపాక రాంబాబు మైలరీశెట్టి భాస్కర్ మైలరీశెట్టి సైదయ్య మైలరీశెట్టి పృథ్ , మల్లేపల్లి శేఖర్ , అంకతి అశోక్ , గుండు అశోక్ మరియు ఇతర కుల బంధువులు పాల్గొని విజయవంతం చేశారు.

# పటేల్ గూడెం పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేసిన జహంగీర్




ఆలేరు, ఆగస్టు 17(ప్రజా జ్యోతి): 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్కూలు విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతి కార్యక్రమాలు, ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బి ఆర్ ఎస్ యువజన నాయకుడు బండ జహంగీర్ బహుమతులు అందజేశారు. ఆలేరు మండలంలోని పటేల్ గూడెం ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం లక్ష్యంగా ఆటల ద్వారా స్ఫూర్తి, ఉత్సాహం కలిగించాలనేది ముఖ్య ఉద్దేశమని జహంగీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవితే శ్రీశైలం, బండ రమేష్, తాడూరి రాజశేఖర్, గ్యార రాజు, వట్టిపల్లి శ్రీను, వెంటిక మధు, నల్గొండ ప్రవీణ్, ఏవితే కిషన్, కట్టెగుమ్ముల లక్ష్మారెడ్డి, బండ్రు శ్రీధర్, బండ్రు మల్లేష్, బండ్రు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్ చారి త్యాగం చిరస్మరణీయం



కోదాడ టౌన్, ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి):

తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంత్ చారి ప్రాణ త్యాగంతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ఉమ్మడి నల్గొండ జిల్లా మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాయపూడి వెంకట నారాయణ అన్నారు విశ్వబ్రాహ్మణ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు నాగేంద్ర చారి ఆధ్వర్యంలో జరిగిన శ్రీకాంతాచారి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా రాయపూడి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు ఇచ్చిన భాగంగా ఉద్యమకారులను గుర్తించి వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరినారు హామీల్లో భాగంగా వారి మీద ఉన్న కేసులు ఎత్తివేయాలని మరియు వారికి పెన్షన్ ఇవ్వాలని 250 గజముల ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోవిశ్వబ్రాహ్మణ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు నాగేంద్ర చారి ఉపాధ్యక్షులు వీరాచారి , జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి శ్రీధర్ చారి, కోదాడ పట్టణ అధ్యక్షులు హనుమా చారి, జూకంటి ఉపేంద్ర చారి, నాగ కృష్ణమా చారి, మోత్కూరి రాంబ్రహ్మం చారి సాయి చారి,వెంగళం నరేష్ చారి, పుసోజు బ్రహ్మచారి, పరిపూర్ణాచారి తదితరులు పాల్గొన్నారు,



# స్వాతంత్రం కోసం లక్షల మంది తమ ప్రాణాలను త్యాగం చేశారు

## స్వతంత్ర ఫలాలను బావి భారత పౌరులకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

## ఎమ్మెల్యేకోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



మునుగోడు, ఆగస్టు, 15,( ప్రజా జ్యోతి)

79 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మునుగోడు లోని అధికారిక క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరేసి స్వాతంత్ర సమరయోధులకు నివాళులర్పించిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు మునుగోడు నియోజకవర్గం నలుమూలల నుండి పెద్ద ఎత్తున హాజరైన కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మన కోసం మనం ఎంత ఆలోచిస్తామో దేశం కోసం కూడా ఆలోచించి దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలి మన ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు స్వాతంత్ర ఫలాలు అందించాలి ప్రతి ఒక్కరూ కర్తవ్యం గా మనకోసం మన దేశం కోసం పని చేసినట్లయితే రాబోయే రోజుల్లో మన దేశం ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా అభివృద్ధి చెందుతుంది దేశ స్వాతంత్రం కోసం లక్షల మంది తమ ప్రాణాలను త్యాగం చేశారు దేశ భవిష్యత్తు బాలలపైనే ఉంది బాలలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనపై ఉంది స్వాతంత్ర ఫలాలను భావిభారత పౌరులకు అందించాల్సిన కర్తవ్యం ప్రతి ఒక్కరి పైన ఉంది అన్నారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు మండల తదితరులు పాల్గొన్నారు

# వైద్య శిబిరాన్ని పరిశీలించిన డిఎంహెచ్వో చంద్రశేఖర్.

మునగాల ఆగస్టు 15 ప్రజాజ్యోతి):-

మునగాల మండలం కలుకోవ గ్రామంలో రేపాల ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సూర్యాపేట జిల్లా డిఎంహెచ్వో చంద్రశేఖర్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ జయ మనోహరి పరిశీలించారు. కలుకోవా గ్రామంలోని డెంగ్యూ సోకి బాధపడుతున్న గృహాలను పరిశీలించి వారికి తగు సలహాలు సూచనలు చేశారు. అనంతరం వైద్య శిబిరంలోని ఏర్పాట్లను పరిశీలించి వైద్య సిబ్బంది నిర్వహించే రక్త పరీక్షల నిర్వహణ గురించి అడిగి తెలుసుకుని ఎప్పటికప్పుడు రిపోర్టులు ప్రజలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్,ఎన్ వి బి డి సి పి ఆఫీసర్ వై. శ్రీశైలం, రేపాల ప్రాథమిక వైద్యాధికారి ప్రదీప్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ లింగం రామకృష్ణ, లింగయ్య, పంచాయతీ సెక్రటరీ సైదులు, ఏఎన్ఎంలు నాగమణి, మెడిసినమెట్ల నరసమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ ఫణికుమార్,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

చింతలపాలెం ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) :

– చింతలపాలెం మండల కేంద్రంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల వ్యాప్తంగా పలు మండల ప్రభుత్వ కార్యాలయాల్లో, పలు గ్రామ పంచాయతీ కార్యాలయల్లో, పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చింతలపాలెం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ తుమ్మల సురేందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భూపాల్ రెడ్డి, చింతలపాలెం పోలీస్ స్టేషన్ లో ఎస్సై సందీప్ రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసులో వ్యవసాయ అధికారి శశాంక్ జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పండగ వాతావరణం నెలకొంది. చింతలపాలెం మండలం నుండి




ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎంపీడీవో భూపాల్ రెడ్డి, ఏఎన్ఎం కళ్యాణి లు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మూడు రంగుల డ్రెస్ లతో చిన్నారులు అలరించారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీబీ డైరెక్టర్ వేములూరి రంగాచారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరాల కొండ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, అర్వ ఆత్రేయ, వాసు, మోర్తాల వెంకటరెడ్డి, మైబల్లి, గుడిసె వెంకటరెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు లో ఘనంగా 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మునుగోడు,ఆగస్టు,15, (ప్రజాజ్యోతి):

మండల కేంద్రంలో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మునుగోడులో నీ పలు ప్రభుత్వ కార్యాలయంలో లోని జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించరు.ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, ప్రభుత్వాధికారులు మాట్లాడుతూ.మన స్వాతంత్ర్యం అనేకమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితం. ఈ రోజు మనం పొందిన హక్కులు, స్వేచ్ఛను కాపాడుకోవడం ప్రతి పౌరుని ధర్మం. అభివృద్ధి, సమానత్వం, ఐక్యత పథంలో దేశం ముందుకు సాగేందుకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పౌరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆలేరు జూనియర్ సివిల్ కోర్టులో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఆలేరు, ఆగస్టు 15(ప్రజా జ్యోతి 79వ స్వాతంత్రం దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం ఆలేరు పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టులో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోర్టు ప్రాంగణంలో జడ్జి కే అజయ్ కుమార్ జాతీయ జెండా ఎగురవేసి, స్కూలు పిల్లలకు పుస్తకాలు పెన్నులు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఆలేర్ బార్ అసోసియేషన్ కార్యాలయం లో అధ్యక్షుడు వనం రాజు జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు జుకంటి రవీందర్, సీసా శ్రీనివాస్, భీమగాని శ్రీనివాస్, రావుల రవీందర్, ఎండీ చాంద్ పాషా, వంగరి శివకుమార్, టీ కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి



నిడమనూరు,ఆగస్టు15(ప్రజాజ్యోతి): విద్యుత్ షాక్ గురై పాడి ఆవు మృతి చెందిన సంఘటన నిడమనూరు మండలకేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది.వివరాలోకి వెళ్లగా నిడమనూరు గ్రామపంచాయతీ దగ్గర విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ వైర్ కి విద్యుత్ సరఫరా కావడంతో ఉన్నం సక్కుబాయమ్మ ఆవు అక్కడిక్కడే మృతి చెందింది . సుమారు పాడి ఆవు విలువ రూ.70వేలు ఉంటుందని బాధితురాలు పేర్కొన్నారు . ఈసందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ గతంలో గ్రామపంచాయతీ దగ్గర నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నప్పుడు ఇక్కడ వద్దు... ఇక్కడున్న ఇబ్బందులు అవుతుందని ఏ సమయంలో ఏ ప్రమాదం సంభవిస్తుందని ప్రజలు చెప్పినా విద్యుత్ అధికారులు పట్టించుకోకుండా ఇక్కడ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంతో శుక్రవారం ఒక మూగ జీవి మృత్యువాత పడిందని విద్యుత్ అధికారులకు గుర్తు చేశారు.ఇక్కడి నుంచి వేరే దగ్గరికి మార్చాలని గ్రామపంచాయతీ సిబ్బంది , వెటర్నరీ హాస్పిటల్ స్థానిక ప్రజలు చెప్పినా పట్టించుకోకుండా ఇక్కడ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు .కాబట్టి ఇక్కడ ఇంటర్నల్ రోడ్డు పక్కన పశువులు, ప్రజలు తిరుగుతూ ఉంటారు ఇక్కడ నుంచి మార్చాలని కోరుతున్న ఎవరు పెడచెవిన పెట్టలేదని పేర్కొన్నారు.

# నాంపల్లిలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రెపరెపలాడిన మువ్వన్నెల జెండా**

**వివిధ వేషధారణలో అలరించిన చిన్నారులు**

**శివాజీ చేతిలో కత్తిని చూడు- భారతదేశం సత్తా చూడు**



నాంపల్లి, ఆగస్టు,15(ప్రజా జ్యోతి):మండల వ్యాప్తంగా ప్రభుత్వ , ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జాతీయ జెండా ఎగరవేసి, గీతాలపన చేశారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ మన దేశ చరిత్రలో మహత్తరమైన రోజు 1947 ఆగస్టు 15న మనదేశం బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్రం పొందింది. మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్,జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సర్దార్ వల్లభాయ్ పటేల్, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ రాణి, సరోజినీ నాయుడు, వంటి మహనీయుల త్యాగఫలములే మనం ఈరోజు స్వేచ్ఛగా గాలి పిలుస్తున్నాం. దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని, వారిని స్మరించుకుంటూ కొనియాడారు. యువత సమాజ అభివృద్ధిలో భాగస్వామి కావాలన్నారు. లింగ,కుల వివక్ష, మహిళలపై దాడులు వంటి సమస్యల పరిష్కారం కోసం యువత ముందుకు రావాలన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడవడం అవినీతి, నిరుద్యోగం, అజ్ఞానం వంటి సమస్యలను నిర్మూలించడం మనందరి చేతిలోనే ఉందన్నారు. స్వతంత్ర దినోత్సవంలో భాగంగా పలు కార్యాలయాలు, పాఠశాలలో చిన్నారులు వివిధ వేషధారణలో అలరించారు. జై జవాన్- జై కిసాన్ , భారత్ మాతాకీ జై, మరువద్దు... మరువద్దు- మహనీయుల బాటను మరవద్దు, శివాజీ చేతిలో కత్తిని చూడు - భారతదేశము సత్తా చూడు అని అమరవీరులకు పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలలో బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం చేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయి పంపిణీ చేశారు.

# సర్వేల్ లో రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్లమల్ల కృష్ణారెడ్డి**

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 15, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామానికి చెందిన రెండు పేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్లమల్ల కృష్ణారెడ్డి శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు. సర్వేల గ్రామానికి చెందిన మరియాల లింగయ్య సతీమణి కలమ్మ, మరో కుటుంబానికి చెందిన చిలక రాజు జ్యోతి లు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. మరియాల లింగయ్య కుటుంబానికి 25000, చిలక రాజు జ్యోతి కుటుంబానికి పదివేల రూపాయలను చలమల కృష్ణారెడ్డి పంపించగా కాంగ్రెస్ కార్యకర్తలు వారి



కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయ నరసింహ, మహిళా సంఘం అధ్యక్షురాలు దూడల సక్కుబాయి, రామలింగేశ్వర స్వామి దేవాలయం కమిటీ మాజీ చైర్మన్ వెనుముల జగన్ రెడ్డి, చల్లమల్ల యువసేన అధ్యక్షుడు శ్రీరామోజీ హరికుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పగిళ్ల శ్రీను, గ్రామస్తులు కట్టెల మల్లేష్, కట్టెల సత్తయ్య, చిలక రాజు శివ, చిలక రాజు అనిల్, చర్లపల్లి



యాదయ్య, చిలక రాజు రాంబాబు, మరియాల శ్రీను, చిలక రాజు ఆంజనేయులు, పగిళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు చలమల కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

చింతలపాలెం, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) : చింతలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు దాతలు వేములూరి రంగాచారి, నందిరెడ్డి ఇంద్రారెడ్డి, షేక్ సొందుమియా నగదు ప్రోత్సాహకాలతో పాటుగా స్టడీ చైర్స్ అందజేశారు. అనంతరం నందిరెడ్డి



ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మన దేశం కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని. పాఠశాల అభివృద్ధికి, విద్యా ప్రమాణాలు పెంచడం కోసం ఎల్లప్పుడూ సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ వేములూరి రంగాచారి, షేక్ సొందు మియా, అంబటి రామకృష్ణ రెడ్డి, సురేందర్ గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజపేటలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు......

**ఫలాలు పొందుతున్న వారందరూ ఆశయ సాధనలో భాగస్వామ్యం కావాలి.....**

**రాజాపేట ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)**



79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు అన్ని గ్రామాలలో శుక్రవారం అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ సంస్థల్లో స్వచ్ఛంద సంస్థల వారు పార్టీల నాయకులు కుల సంఘాలు విద్యాసంస్థలు పలువురు జాతీయ జెండాలు ఎగరవేసి తమ జాతీయతను చాటుకున్నారు. స్వాతంత్ర్య ఫలాలు పొందుతున్న వారందరూ మహనీయుల లక్ష్యసాధనలో భాగస్వామ్యం కావాలని కోరారు. రాజపేట మహాత్మా గాంధీ విగ్రహం వద్ద రాజపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తాజా మాజీ ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్,తహసిల్దార్ కార్యాలయం వద్ద ఇంద్రకర్ అనిత, పోలీస్ స్టేషన్ వద్ద అనిల్ కుమార్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ శ్రవణ్, మసీదు వద్ద అధ్యక్షులు తయాబలీ, వివేకానందుని విగ్రహం వద్ద రాక్ యూత్ అసోసియేషన్ తరఫున నమిల నరేష్ గౌడ్, పాలకేంద్రం వద్ద చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్, ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, నెహ్రూ సుభాష్ చంద్రబోస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మా గాంధీ విగ్రహాల వద్ద పలువురు జెండాలు ఎగురవేయ గా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు గ్రామపంచాయతీ వద్ద ప్రత్యేక అధికారులు అంగన్వాడీ కేంద్రాల వద్ద టీచర్లు మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఎం ఈఓ చందా రమేష్ జాతీయ జెండాలు ఎగర వేశారు. ప్రత్యేక సమావేశాలను నిర్వహించి స్వాతంత్ర్య దినోత్సవం గురించి వివరించారు. ఈ సందర్భంగా పిల్లలు వివిధ వేషాలతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు.

# ఉత్తమ ఏఈఓ గా అవార్డు అందుకున్న అంజయ్య

**రాజాపేట, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)**

రాజపేట మండలంలో బొందుగుల క్లస్టర్ పరిధిలో ఏఈవోగా చక్కటి విధులు నిర్వహిస్తున్న ఆర్. అంజయ్య స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ ఏఈఓ అవార్డును అందుకున్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు.



తెలంగాణ ప్రభుత్వము
79వ భారత స్వాతంత్ర్య దినోత్సవము సందర్భముగా
ప్రశంసా పత్రము
ఆగస్టు 15, 2025

# దాతల సహకారంతో పాఠశాలల బలోపేతం: ఎంఈవో లావూరి వెంకన్న



నిడమనూరు,ఆగస్టు15 (ప్రజాజ్యోతి):

ప్రభుత్వ పాఠశాలలు దాతల సహకారంతో మరింత బలోపేతం అవుతాయని ఎంఈవో ఎల్ వెంకన్న అన్నారు. శుక్రవారం నిడమనూరు ప్రాథమిక పాఠశాలలో దాత డాక్టర్ శింగిరికొండ పవిత్ర, డాక్టర్ సుజయ్ అందజేసిన ప్యూరీఫైడ్ వాటర్‌ప్లాంటును ఎంఈవో వెంకన్న ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎంతోగానో ఉపయోగపడుతుందన్నారు. నిడమనూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు కర్నాటి శ్రీనివాస్ మౌలిక సదుపాయల కల్పనకు ఎంతగానో కృషిచేస్తున్నారు. పాఠశాల ఆర్చి, గోడలపై జాతీయ నాయకుల చిత్రపటాలు, గ్రీన్ బోర్డులు ఏర్పాటు చేయడంపై పలువురు అభినం దించారు. కార్యక్రమంలో హెచ్ఎం చంద్రకళ, ఉపాధ్యాయులు చంద్రకళ, ఝాన్సీ, పూర్ణిమ, ే,పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సాగర్ ఫోటో వీడియో గ్రాఫర్లు



నాగార్జునసాగర్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)

నాగార్జునసాగర్ లో 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాగార్జునసాగర్ ఫోటో%ు%వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దక్షీ నరసింహ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,ఈ వేడుకలు పైలాన్ కాలనీ మెయిన్ పవర్ హౌస్ నందు మూడు రంగుల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు,అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు,ఈ సందర్భంగా రాష్ట్ర ఫోటోగ్రాఫర్ మిత్రులందరికి 79 వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ప్రధాన రాజు,శంకర్,రమణ, అమ్మోరయ్య,పూసపాటి,అప్పారావు,జటావత్ కృష్ణ,ధనరాజు, వెంకటేష్,నక్క కుమార్,ఇమ్మానుయేల్ తదితరులు. పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ అవార్డుకి ఎంపికైన నడిగూడెం తహశీల్దార్ సరిత.

నడిగూడెం, ఆగస్టు 15, ప్రజా జ్యోతి:



నడిగూడెం మండల తహశీల్దార్ సరిత జిల్లా ఉత్తమ తహశీల్దారుగా ఎంపికయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ తేజస్వి నందలాల్ పవార్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ తహశీల్దార్ అవార్డును అందుకున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నడిగూడెం మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ తహశీల్దారుగా ఎంపికైన మండల తహశీల్దార్ సరితను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, సూపరిండెంట్ ఇమామ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్నా శ్రీనివాస్,సీనియర్ పాత్రికేయులు మహమ్మద్ అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

# పెరేడ్ గ్రౌండ్లో అద్భుత ప్రదర్శననిచ్చిన గాంధీజీ విద్యార్థులు

### గాంధీజీ విద్యార్థులను అభినందించిన మంత్రి కోమటిరెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి



చండూరు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)

79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా చండూరు మున్సిపాలిటీకి చెందిన గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు 120 మంది చావా చిత్రంలోని చత్రపతి శివాజీ స్టోరీకి సంబంధించిన దేశభక్తి గీతమునకు నృత్యం చేసి అందర్నీ ఆకట్టుకున్నారు. తదుపరి రోడ్లు,భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీలు నెల్లకంటి సత్యం, శంకర్ నాయక్ లు, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డిలు, ఎస్పీ శరత్ చంద్ర పవార్, డిఇఓ భొల్లారం భిక్షపతిల చేతుల మీదుగా నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులకు ఉత్తమ అవార్డును అందించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ భార్గవ్, పులిపాటి రాధిక, కృష్ణయ్య, నజీర్, మణిశంకర్, నాగరాజు, వెంకటేశ్వర్లు, సాయి, బోడ విజయ్, డ్యాన్స్ మాస్టర్ తరుణ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వరకాంతం జంగారెడ్డి జన్మదిన వేడుకలు



చౌటుప్పల్ ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి )

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం శ్రీ ఆది మహావిష్ణు దేవాలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి జన్మదిన వేడుకలను దేవలమ్మ నాగారంలో ఘనంగా నిర్వహించారు.అంతకు ముందు వరకాంతం జంగారెడ్డి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కేక్‌కట్ చేసి జంగారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డి అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యుత్ ఉద్యోగి అవార్డు అందుకున్న నటరాజ్.

రామన్నపేట ఆగస్టు 15 ప్రజాజ్యోతి.

విద్యుత్ శాఖలో ఉత్తమ సేవలు అందిస్తున్న రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన మామిళ్ళపల్లి నటరాజ్ అవార్డు అందుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రామన్నపేట లైన్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న మామిళ్ళపల్లి నటరాజ్ అవార్డును శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, కలెక్టర్ హనుమంత రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈసందర్భంగా ఆయనను రామన్నపేట చౌటుప్పల్ డీఈ మల్లికార్జున్ గౌడ్,ఏడిఈ కే. శ్రీకాంత్ ఏఈ కోటేశ్వరరావు, ఏఏఓ మోతిరామ్ , పి.శ్రీనివాస్, కే .శ్రీనివాస్, రవీందర్, అస్లామ్, మరియు విద్యుత్ ఉద్యోగులు అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియ చేశారు.



# నల్లగొండ పట్టణాన్ని ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దుతా

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### రూ.5 కోట్లు వ్యయంతో నల్లగొండ పట్టణ పాదా చారుల వంతెనకు శంకుస్థాపన

నల్గొండ ఆగస్టు 15(ప్రజా జ్యోతి)

నలగొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండరోడ్ లో ఉన్న సెయింట్ ఆల్ఫాన్స్ పాఠశాల వద్ద ఐదు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించి నున్న పాదచారుల వంతెన పనులకు శుక్రవారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇక్కడ రోడ్డు ప్రమాదాలు నివారించడానికి పాఠశాల విద్యార్థులు ప్రమాదాల గురికాకుండా పాదాచారుల వంతెనను నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు నల్లగొండ పట్టణంలో రహదారుల తొ పాటు సిసి రోడ్లు నిర్మిస్తున్నామని నలగొండ పట్టణాన్ని ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి



చేస్తున్నామని అన్నారు అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. రోడ్డు భద్రతపై విద్యార్థులకు పాఠశాల యజమానంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా అవగాహన కల్పించాలని కోరారు అదేవిధంగా జిల్లా ఎస్పీ చర్చ్ చంద్రపూర్ మాట్లాడుతూ ఈ పాఠశాల నుండి ప్రతినిత్యం 1000 నుండి 200 మంది విద్యార్థులు రోడ్డు దాగడం చేస్తున్నారని ఎంతో ప్రమాదకరం గుర్తించి పాదాచారాల ఉంచడం మంజూరు చేయడం చాలా సంతోషమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ అవ్వకు రమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆఫీస్ ఖాన్ నలగొండ కనగల్ మాజీ జెడ్పిటిసిలు వంగూరు లక్ష్మయ్య నర్సింగ్ శ్రీనివాస్ స్థానిక మాజీ వార్డు కౌన్సిలర్లు జూలకంటి శ్రీనివాస్ ధనలక్ష్మి దుబ్బ రూపా పలువురు మాజీ కౌన్సిలర్ జిల్లా అధికారులు ప్రజాప్రతిని తదితరులు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తు నాశనం చేసుకోద్దు. ఎస్ ఐ



**నాగారం ఆగస్టు 15 ప్రజా జ్యోతి.**

యువత మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని అని నాగారం ఎస్ ఐ ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో అన్ని గ్రామాలలో డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.నేటి యువత మాదకద్రవ్యాల బారిన పడి భవిష్యత్తుని అంధకారం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల మన యొక్క నాడీ వ్యవస్థ మన ఆధీనంలో ఉండదు అని తద్వారా శక్తి నిర్వీర్యం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భగవాన్ కానిస్టేబుల్ లు రవీందర్ లావణ్య హెూంగార్డ్స్ నాగయ్య సైదులు యువకులు పాల్గొన్నారు.

## చెరువు కుంటల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ.



**నడిగూడెం, ఆగస్టు 15 ,ప్రజాజ్యోతి:**

అమృత సరోవర్ కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పురస్కరించుకొని నడిగూడెంలో చెరువు కుంట వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఎంఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మల్సూర్ నాయక్ జెండా ఆవిష్కరణ చేశారు.కార్యక్రమంలో ఏపీఓ రవి నాయక్, ఈసీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, ఉపాధి సిబ్బంది విజయ్, కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులుపోడియం బహుకరణ

**పాలక వీడు, ఆగస్టు 15(ప్రజా జ్యోతి):**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలకీడులో 1997-98 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తాము చదువుకున్న పాఠశాలకు ఎంతోకొంత మంచి చేయాలనే ఆలోచనతో తమవంతు సాయంగా పోడియం బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ కాటయ్య, ఉపాద్యాయులు స్వప్న,శ్రీనివాస్ రెడ్డి,సైదులు పూర్వ విద్యార్థులు వెంకటేశ్వరు ,,బిక్షం,సైదులు,ముజీద్,శ్రీను,గంగాధర్,జ్యోతి పాల్గొన్నారు.



## ఘనంగా79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నాగారం ఆగస్టు 15 ప్రజా జ్యోతి.**

భారతదేశ 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నాగారం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ హరి కిషోర్ శర్మ పంచాయతీరాజ్ కార్యాలయంలో డి ఈ ఈ బాబురావు ఎంపీడీవో కార్యాలయం లో ఎంపీడీవో మారయ్య పోలీస్ స్టేషన్లో సీఐ నాగేశ్వరరావు వ్యవసాయ శాఖ బీ ఏవో కృష్ణ కాంత్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నాగరాజు మహిళా మండలి సమైక్య కార్యాలయంలో ఏపీఎం వెంకన్న లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంచినీళ్ల మహేందర్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కల్లెట్లపల్లి ఉప్పలయ్య జాతీయ జెండాలు ఎగరవేసి జాతీయ గీతం ఆలపించి గౌరవ వందనం స్వీకరించారు. మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ( మండల





విద్యా వనరుల అధికారి కార్యాలయంలో,తాసిల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ అధికారి ) కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు వేడుకలకు గైర్హాజర్. ఈ కార్యక్రమంలో ఎస్సై ఐలయ్య , ముత్తయ్య గిరి, పి ఆర్ ఎ ఈ ఈ మహేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరణ




**చండూరు ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి):**

చండూర్ లో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ప్రజా ప్రతినిధులు ప్రముఖులు ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని స్వాతంత్ర సమరయోధుల ను స్మరించుకున్నారు. అనంతరం దేశభక్తి గీతాలు ఆలపించి, స్వాతంత్ర ప్రాముఖ్యతను వివరించారు.

## మన అమ్మ హాస్పిటల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ స్వరూప లక్ష్మి**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 15(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మన అమ్మ హాస్పిటల్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం సూర్యాపేట లో అత్యంత ఎత్తులో అతి పెద్ద జాతీయ పతాకాన్ని మన అమ్మ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ స్వరూప లక్ష్మి ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహనీయుల కృషి ఫలితంగానే బ్రిటిష్ వలస పాలకుల నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని తెలియజేశారు.వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మన అమ్మ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ దాచేపల్లి స్వరూప లక్ష్మి,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## పాఠశాల భవనాలను చూస్తే దేవాలయాలుగా ఉండాలి

**ప్రతి పాఠశాలలో 1000 మంది విద్యార్థులు చదివేల మౌలిక సదుపాయాల కల్పన**

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**నాంపల్లి, ఆగస్టు,15(ప్రజా జ్యోతి)**



:మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 43 క్లస్టర్ పాఠశాలలను అభివృద్ధి చేయాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పర్యటించారు. మొదటగా మండల కేంద్రాలలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి శుక్రవారం హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆర్కిటెక్ట్ మురళి తో కలిసి నాంపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు పక్కనే ఉన్న సబ్ స్టేషన్ స్థలాన్ని కూడా పరిశీలించారు..ప్రతి పాఠశాలను సర్వే చేయించి టెన్ ప్లస్ టు కి సరిపడా మౌలిక సదుపాయాల అభివృద్ధి చేయాలని, పాఠశాల భవనాలను చూస్తే దేవాలయాలుగా ఉండాలని, మండల కేంద్రాలలో నిర్మించే క్లస్టర్ పాఠశాల ట్రెడిషనల్ హిస్టారికల్ భవనాల లాగా ఉండేలా ప్రణాళికలు రూపొందించబోతున్నామన్నారు.ఈ క్లస్టర్ పాఠశాలల్లో సహజ వెలుతురు ఉండేలా, మెయింటెనెన్స్ ఫ్రీ ఉండేలా నిర్మాణాలు ఉంటాయని, వాస్తు ప్రకారం నిర్మించే ఈ భవనాలలోకి వస్తే దేవాలయాలలోకి వచ్చే అనుభూతి కలగాలని అభిప్రాయపడ్డారు..మండల కేంద్రాలలో అభివృద్ధి చేసే ఈ క్లస్టర్ పాఠశాలలను ఆర్కిటెక్ట్ మురళి కి రాజగోపాల్ రెడ్డి దగ్గరుండి చూయించి పలు సూచనలు చేశారు.రాజగోపాల్ రెడ్డి తో పాటు పాఠశాలను పరిశీలించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము బిక్షం, స్థానిక నాయకులు ఉన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





చిట్యాల ఆగస్టు 15(ప్రజాజ్యోతి ప్రతినిధి): నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల పట్టణంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అధ్యక్షులు పాటి దివాకర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసి మనకి స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని సాధించిన వారిని స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. లారీ అసోసియేషన్ కోసం నిరంతరం కృషి చేస్తూ మరింత అభివృద్ధి చేస్తానని అందరి సలహాలు సూచనలు, సహకారంతో ముందుకెల్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షులు పాటి నర్సిరెడ్డి, చిట్యాల లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు జగిని బిక్షం రెడ్డి,ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి గణేష్, కోశాధికారి గురిజ జంగయ్య, ఉపాధ్యక్షులు కంచర్ల యాదయ్య, మాజీ అధ్యక్షులు జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, పోకల దేవదాస్, మారగోని ఆంజనేయులు గౌడ్, జిట్టా నగేష్, పొన్నం లక్ష్మయ్య,బెల్లి సత్తయ్య, లారీ ఓనర్లు, మాజీ లారీ ఓనర్స్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సరఫరా చేస్తున్న నిందితులు అరెస్ట్

**ముగ్గురు వ్యక్తులు అరెస్ట్.. ఇద్దరు పరారీలో**

**1.650 కిలోల గంజాయి,పల్సర్ బైక్ స్వాధీనం**

**డి.ఎస్.పి రాజశేఖర్ రాజు**



**హాలియా, ఆగస్టు15(ప్రజా జ్యోతి) :**

అనుముల మండలం అల్వాలఎక్స్ రోడ్ వద్ద గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద గంజాయి సరఫరా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను హాలియా పోలీసులు అరెస్ట్ చేశారు.శుక్రవారం హాలియా పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు అరెస్ట్ చేసిన ముఠా సభ్యుల వివరాలను వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా,వెల్దుర్తి మండలం, సిరిగిరిపాడు గ్రామానికి చెందిన వజ్రాల రాజశేఖర్,అనుముల మండలం,నల్గొండ జిల్లా పంగవానికుంటతండా కు చెందిన కుందాల వేణు,తిరుమలగిరి (సాగర్) మండలం,అల్వాల్ గ్రామానికి చెందిన గురజాల మహేందర్ అనే వ్యక్తులు కలిసి ఆంధ్రా ప్రాంతంలోని గడిగంటి అచ్చయ్య,తిరుమలకొండ యేసుబాబు అనే వ్యక్తుల వద్ద నుంచి గంజాయి తీసుకునేందుకు గాను ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం అనుముల మండలం అల్వాల ఎక్స్ రోడ్ వద్ద గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ దగ్గర గంజాయి సరఫరా చేస్తున్న క్రమంలో హాలియా పోలీసులు ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. మిగిలిన ఇద్దరు పరారీలో ఉండగా, వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు.పట్టుబడిన వారి వద్ద నుంచి 1.650 కిలోల గంజాయి (రూ.40 వేల విలువ), పల్సర్ బైక్ రూ.2 వేల నగదు ను స్వాధీనం చేసుకున్నారు.ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి పై ముగ్గురు నిందితులను కోర్టులో హాజరుపర్చారు.గంజాయి సరఫరా చేస్తున్న ముఠాను పట్టుకున్న హాలియా సీఐ దేవిరెడ్డి సతీష్ రెడ్డి, ఎస్ఐ బండి సాయి ప్రశాంత్, సిబ్బందిని మిర్యాలగూడ రాజశేఖర రాజు అభినందించారు.

# అన్ని కార్యాలయాల్లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మఠంపల్లి ఆగస్టు 15 ప్రజా జ్యోతి**

79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మఠంపల్లి మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ లాపూరి మంగ,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ రవి,పోలీస్ స్టేషన్లో ఎస్సై రవి,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో శ్రీనివాస్ కాంత్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సుధాకర్ నాయక్,మహిళా మండలి సమైక్య కార్యాలయంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి,పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ రామచంద్రయ్య లు జాతీయ జెండాలు ఎగరవేసి జాతీయ గీతం ఆలపించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకలకు పిఏసిఎస్ వైస్ చైర్మన్ బాబు నాయక్, తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది, వ్యవసాయ శాఖ కార్యాలయం సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, మండల సమైక్య కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా...!

## మిర్యాలగూడలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**మిర్యాలగూడ,ఆగస్టు15, (ప్రజాజ్యోతి) :**

79 వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వాడ వాడల మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.ముందుగా మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం నందు సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈసందర్భంగా నియోజకవర్గంలో ఉత్తమ సేవలు అందించిన పలు శాఖల ఉద్యోగులకు, అధికారులకుప్రశంసాపత్రాలు అందజేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నేటితో మన దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తి చేసుకుని 79వ స్వాతంత్ర దినోత్సవంజరుపుకుంటున్న సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు మనం స్వాతంత్ర దినోత్సవంజరుపుకుంటున్నామంటే దాని వెనకాల ఎంతోమంది మహనీయుల ప్రాణ త్యాగాలు, పోరాటాలు ఉన్నాయన్నారు. ఆ మహనీయులు మన దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి చేసిన పోరాటం యొక్క ఉద్దేశాలను వారి ఆశయాలను గుర్తుచేసుకుంటూ వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాల్సిన బాధ్యత మన అందరికీ ఉందన్నారు . భారత దేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వమని మన దేశం అనేక కులాలు, అనేక మతాల కలయిక తో ఉంటుందన్నారు. అదేవిధంగా మన మిర్యాలగూడ కూడా వాణిజ్య ప్రాంతం అవడంతో ఇక్కడ అనేక కులాలు, అనేక మతాలు, అనేక ప్రాంతాల వారు నివసిస్తూ ఉంటున్నందున మనం కూడా భిన్నత్వంలో ఏకత్వంగా ఐకమత్యంగా కలిసి స్వపరిపాలన కొనసాగించినప్పుడే మన నియోజకవర్గానికి సుపరిపాలన అందుతుందని తెలిపారు. దేశ భక్తి అంటే సామాజిక బాధ్యత అని అది ప్రతిఒక్కరిలో సామాజిక బాధ్యతగా ఉండాలని అన్నారు.మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతిఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని కోరారు. సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ సబ్ డివిజన్ వ్యాప్తంగా జరిగిన అభివృద్ధిపై వివరించారు. మిస్ వరల్డ్ పోటీలతో నల్లగొండ జిల్లా ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిందన్నారు. పేదల సంక్షేమం కోసం మిర్యాలగూడ డివిజన్లో 6080 గృహాలు నిర్మించ తలపెట్టినట్లు తెలిపారు.

21 వేల 190 మందికి కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, 2024- 25 సంవత్సరానికి గాను 2051 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇసుక కోసం ఇందిరమ్మ లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా తక్కువ ధరకు ఇసుక అందించేందుకు సాండ్ బజార్ ఏర్పాటు, డివిజన్లో 749 మంది నిరుపేదలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతిష్టాత్మక ప్రాజెక్టు యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో నిర్వాసితులకు ఉద్యోగాల కల్పన తదితర అంశాలతో మిరియాలు కూడా నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు, జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడి తదితరులు పాల్గొన్నారు.

# భూదాన్ పోచంపల్లిలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మువ్వన్నెల జెండా ఎగురవేసిన తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)**



మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ భాస్కర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అంజన్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. అలాగే జాతీయ గీతాలపన తెలంగాణ గీతాలపన చేశారు. స్వతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ మన దేశ చరిత్రలో మహత్తరమైన రోజు 1947 ఆగస్టు 15న మనదేశం బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్రం పొందింది. మహనీయుల త్యాగఫలములే మనం ఈరోజు స్వేచ్ఛగా గాలి పిలుస్తున్నాం. దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని, వారిని స్మరించుకోవాలని కొనియాడారు. యువత సమాజ అభివృద్ధిలో భాగస్వామి కావాలన్నారు. లింగ,కుల వివక్ష, మహిళలపై దాడులు వంటి సమస్యల పరిష్కారం కోసం యువత ముందుకు రావాలన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడవడం అవినీతి, నిరుద్యోగం, అజ్ఞానం వంటి సమస్యలను నిర్మూలించడం మనందరి చేతిలోనే ఉందన్నారు. స్వతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పలు కార్యాలయాలు, పాఠశాలలో చిన్నారులు వివిధ వేషధారణలో అలరించారు. జై జవాన్- జై కిసాన్ , భారత్ మాతాకీ జై, మరువద్దు... మరువద్దు- మహనీయుల బాటను మరవద్దు పలు నినాదాలతో మండల వ్యాప్తంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నాగేశ్వరరావు ఆర్ఐ వెంకట్ రెడ్డి అధికారులు పోలీసులు రాజకీయ నాయకులు యువజన సంఘులు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బుక్స్ ప్లేట్లు పంపిణీ

**మునుగోడు ఆగస్ట్ 15( ప్రజా జ్యోతి )**

మండల పరిధిలోని కొంపల్లి గ్రామంలో 79 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి కావలసిన 60 ప్లేట్లను, బుక్స్ ను మానవత దృక్పథంతో గోలి అనిల్ విద్యార్థులకు అందజేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ. విద్యార్థులకు సేవ చేయడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో. వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ విజయేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

